ప్రభుత్వ పథకాల్లో అక్రమాలకు చోటివ్వొద్దు

- అధికారులు ప్రొటోకాల్ పాటించాలి
- జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారివిఠ ల్‌రావు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 19 : ప్రభుత్వ పథకాల అమలులో అక్రమాలకు చోటివ్వొద్దని, అర్హులకే అందేలా చూడాలని జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు సూచించారు. నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో వైస్ చైర్‌పర్సన్ రజితా ఎల్లయ్యాదవ్ అధ్యక్షతన వ్యవసాయ శాఖపై మంగళవారం నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా జడ్పీ చైర్మన్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రొటోకాల్ పాటించాలన్నారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మొక్కల సంరక్షణ బాధ్యత గ్రామపంచాయతీలే తీసుకోవాలని డీఎల్పీవోలకు సూచించారు. ఇసుక క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అక్రమ రవాణా జరుగకుండా నిలువరించాలని మైన్స్ అధికారిని ఆదేశించారు. రైతులకు పంటలపై ఎప్పటికప్పుడు ఏఈవోల ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. సమావేశంలో జడ్పీటీసీలు, కో-ఆప్షన్ సభ్యుడు మొయీజ్, సీఈవో గోవింద్, డీఆర్డీవో చందర్‌నాయక్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

నిజామాబాద్ రూరల్/ధర్పల్లి, డిసెంబర్ 19 : గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలుపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని నిజామాబాద్ రూరల్ ఎంపీడీవో మల్లేశ్, ధర్పల్లి ఎంపీవో రాజేశ్ ఆదేశించారు. ఎంపీడీవో రాజేశ్ మంగళవారం కేశాపూర్ గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని తనిఖీ చేసి పండ్లు, పూల మొక్కల పెంపకానికి ప్రాధాన్యతనివ్వాలని కార్యదర్శికి సూచించారు. ధర్పల్లి ఎంపీవో రాజేశ్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పన్నులతోపాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పంటల నమోదు పరిశీలన

ధర్పల్లి, డిసెంబర్ 19 : మండలంలో యాసంగి పంటల నమోదు ప్రక్రియను ఏవో ప్రవీణ్ మంగళవారం పరిశీలించారు. ధర్పల్లి, హోన్నాజీపేట గ్రామాల్లో పర్యటించిన ఆయన ఏఈవోకు పలు సూచనలు చేశారు. ఎరువులు, కొనుగోలు కేంద్రాలను రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచేందుకు పంటల వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

ఆలయ వార్షికోత్సవం

ఇందల్వాయి, డిసెంబర్ 19 : డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలోని లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. వేడుకల్లో సర్పంచ్ రూప, సతీశ్‌రెడ్డి, ఎంపీటీసీ సంతోషం, ఉపసర్పంచ్ గంగారాం, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నగంగారాం, వీడీసీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

జక్రాన్‌పల్లి, డిసెంబర్ 19: మండలంలోని కేశ్‌పల్లి గ్రామంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఎంపీడీవో బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి శాఖల వారీగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సేవల గురించి వివరించారు. పౌష్టికాహారం, ఆయుష్మాన్ భారత్, కాంప్లెక్స్ ఎరువులపై సబ్సిడీ, పీఎం యోజనను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ మహేశ్వర్, ఎంపీటీసీ గంగాధర్, దేవేశ్, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఏపీవో రవి, ఏపీఎం రవీందర్, ఏవో దేవిక తదితరులు పాల్గొన్నారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును నిజామాబాద్ రూరల్, బోధన్ ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను కలెక్టర్ అభినందించారు. -నిజామాబాద్ స్పోర్ట్స్/ఖలీల్‌వాడి, డిసెంబర్ 19

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

సుద్దులంలో విద్యార్థులను అభినందిస్తున్న సర్పంచ్, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు

ఇందల్వాయి/మాక్లూర్/భీమ్‌గల్, డిసెంబర్ 19 : డిచ్‌పల్లి మండలం సుద్దులం జడ్పీహెచ్ఎస్, మాక్లూర్ మండలం గుత్ప జడ్పీహెచ్ఎస్, భీమ్‌గల్ మండలం పల్లికొండ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-17, 14 నెట్‌బాల్ టోర్నీకి ఎంపికయ్యారు. వీరు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

సుద్దులం జడ్పీహెచ్ఎస్ నుంచి..

అండర్-17 విభాగంలో ప్రణయ్‌రెడ్డి, మధు, హరీశ్, అనూరెడ్డి, మహేశ్వరీ, రిషికారెడ్డి, అండర్-14 విభాగంలో మనోతేజ, సామ్రాట్, విశాల్, భావన, శ్రీనిధి, నితీష ఎంపికయ్యారని హెచ్ఎం గంగారాం చెప్పారు.

గుత్ప జడ్పీహెచ్ఎస్ నుంచి..

జూనియర్స్ విభాగంలో జస్వంత, నితీశ్, ఓమరేశ్వరి, సబ్‌జూనియర్స్ విభాగంలో భార్గవ్, సాత్విక్, అక్షిత ఎంపికైనట్లు హెచ్ఎం ధృపతికుమార్, పీఈటీ సునీల్ తెలిపారు.

పల్లికొండ పాఠశాల నుంచి..

అండర్-17 విభాగంలో రవీనా, రాజు, అండర్-14 విభాగంలో గౌతమ్, రాణా, శివకీర్తన ఎంపికైనట్లు హెచ్ఎం అనురాధ వెల్లడించారు.

నేడు పశువైద్య శిబిరం

రుద్రూర్, డిసెంబర్19 : మండలంలోని సులేమాన్ నగర్‌లో నేడు (బుధవారం) ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ సంతోష్ మంగళవారం ఒక ప్రకటలో తెలిపారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనం పక్కన ఉదయం 8 గంటల నుంచి శిబిరం ప్రారంభిస్తామని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.

బాజిరెడ్డిని కలిసిన లింగేశ్వర గుట్ట ఆశ్రమ ప్రతినిధులు

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 19 : మండలంలోని మల్లారం శివారులో ఉన్న లింగేశ్వర గుట్ట ఆశ్రమ ప్రతినిధులు నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డిని సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆశ్రమ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌ను సన్మానిస్తున్న లింగేశ్వర గుట్ట ఆశ్రమ ప్రతినిధులు

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

నిజామాబాద్ రూరల్, డిసెంబర్ 19 : నగర శివారులోని సారంగాపూర్ హైస్కూల్ నుంచి బదిలీపై వెళ్తున్న హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, ధర్మవీర్‌కు వీడీసీ, ఎస్ఎంసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. హన్మంతు, శ్రీనివాస్‌గౌడ్, హరిచందు, రవి, అశోక్, సుదర్శన్, అంజి, అర్చన, నర్సయ్య పాల్గొన్నారు.

చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తన గెలుపునకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు పోచారం కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ దాసరి గంగారాం, మాజీ సర్పంచ్ చందర్, నాయకులు పాల్గొన్నారు. -చందూర్, డిసెంబర్ 19

డిజిటల్ క్లాస్‌ను పరిశీలిస్తున్న నాబార్డ్ డెవలప్‌మెంట్ మేనేజర్

చందూర్ హైస్కూల్‌ను పరిశీలించిన నాబార్డు అధికారులు

చందూర్, డిసెంబర్ 19 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నాబార్డ్ జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ ప్రవీణ్ మంగళవారం పరిశీలించారు. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌తో పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులు, డిజిటల్ క్లాసులను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఏసీఎంవో శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంఘ బహిష్కరణపై పద్మశాలీల ఫిర్యాదు

ధర్పల్లి, డిసెంబర్ 19 : మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన పద్మశాలీలను వీడీసీ బహిష్కరించిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ధర్పల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ సైదాకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఓ కుటుంబానికి సంబంధించిన భూమి విషయంలో వారి వీడీసీ మాట వినకందుకు పద్మశాలీలందరినీ బహిష్కరించినట్లు ఫిర్యాదు అందిందని చెప్పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాధితుడికి 'రెడ్‌రోజ్' ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న రెడ్‌రోజ్ యూత్ సభ్యులు

వేల్పూర్, డిసెంబర్ 19 : మండలంలోని లక్కోరా గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై దవాఖానలో చికిత్స పొందుతున్న వేల్పూర్‌కు చెందిన దీపక్‌కు స్థానిక రెడ్‌రోజ్ యూత్ సభ్యులు రూ. ఐదు వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం సర్పంచ్ తీగెల రాధామోహన్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు దయాకర్, సభ్యులు సుంకరి రాము, జనార్దన్, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బోరుబావి పనులు ప్రారంభం

నందిపేట్, డిసెంబర్ 19 : మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో తాగునీటి కోసం జడ్పీ నిధుల నుంచి మంగళవారం బోరుబావి తవ్వించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాంబారి మోహన్,ఉ పసర్పంచ్ కొత్తూర్ భరత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

ముప్కాల్, డిసెంబర్ 19: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులు, హమాలీలకు మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు చాకు లింగం, క్లబ్ బాల్కొండ అధ్యక్షుడు సాగర్ రెడ్డి, కార్యదర్శి దినేశ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

'క్షత్రియ'లో ఫ్రెషర్స్ డే

ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 19: మండలంలోని చేపూర్ శివారులో ఉన్న క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో క్షత్రియ కళాశాలల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830. NT-314474

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073. NT-314374

CHANGE OF NAME

I, NARRA GOUTHAMI, D/o. NARRA MUTHENNA, H.No. 2-103/16/2, Kammarpally, (D) Nizamabad. Changed my Surname / Name as CHOUTI LAHARI

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే. "పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- పైన అదనపు లైనుకు వంద మాత్రమే. GST వర్తించును

డిచ్‌పల్లిలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

మా బతుకులు రోడ్డున పడ్డాయి

- ఆటో డ్రైవర్ల ఆందోళన
- న్యాయం చేయాలని డిమాండ్

ఇందల్వాయి/నవీపేట్, డిసెంబర్ 19 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మా బతుకులు బాగుపడుతాయనుకుంటే మహాలక్ష్మీ పథకం అమలుచేయడంతో రోడ్డున పడ్డాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. డిచ్‌పల్లి, నవీపేట్ మండలాల ఆటో డ్రైవర్లు ఆయా మండల కేంద్రాల్లో మంగళవారం రాస్తారోకోలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తమ ఉపాధికి గండి పండిందని మండిపడ్డారు. అప్పులు తెచ్చి ఆటోలు కొనుగోలు చేశామని, నేడు ప్యాసింజర్లు లేక కిస్తీలు కట్టలేని పరిస్థితి ఉన్నదని తెలిపారు. రోజంతా ఆటో నడిపినా తమ కుటుంబాలకు కనీసం కడుపునిండా తిండి పెట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మహాలక్ష్మీ పథకాన్ని సవరించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమాల్లో ఆయా మండలాల యూనియన్ ప్రతినిధులు చిలకామారి సంతోష్, ఫయీం, సభ్యులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో 'ఆరోగ్య మహిళ'

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్19: పట్టణంలోని హౌసింగ్ బోర్డు పీహెచ్‌సీలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన మహిళలకు డాక్టర్లు మానస, ఫాతిమా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

శిక్షణ శిబిరం ప్రారంభం

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్ 19: పట్టణంలోని తెలంగాణ సాంఘిక, సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి జిల్లా జట్టుకు శిక్షణ శిబిరం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ భువనేశ్వరి మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సదస్సు

శక్కర్‌నగర్, డిసెంబర్ 19: బోధన్ పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కేంద్రంలో మంగళవారం డివిజన్ స్థాయి విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించగా.. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి అందిన నాలుగు ఫిర్యాదులను స్వీకరించారు. వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులకు చైర్మన్ సూచించారు.

ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

శక్కర్‌నగర్, డిసెంబర్ 19: తెలంగాణ సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి (2024-25)లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బోధన్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలకు కోసం ఆన్‌లైన్‌లో వచ్చేనెల 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష 2024 ఫిబ్రవరి 11న నిర్వహిస్తారని తెలిపారు.

బషీరాబాద్‌లో గ్రామసభ

కమ్మర్‌పల్లి, డిసెంబర్ 15 : మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ సకారం అశోక్ అధ్యక్షతన ఉపాధిహామీ కొత్త పనుల కోసం గ్రామసభ మంగళవారం నిర్వహించారు. సమావేశంలో సెక్రటరీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ విక్రమ్, ఏఎన్ఎం విజయ, వార్డు సభ్యులు, నాయకులు తపాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

బోధన్ రూరల్, డిసెంబర్ 19: బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో మంగళవారం వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విలేజ్ ఆర్గనైజేషన్ లెవల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కో -ఆర్డినేటర్ ధర్మేందర్ చట్టాలపై అవగాహన కల్పించారు. సంస్థ కమ్యూనిటీ కో- ఆర్డినేటర్ కూర చంద్రశేఖర్, సర్పంచ్ శంకర్, డాక్టర్ జవేరియా, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాలెం ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

హెచ్ఎంకు కంప్యూటర్‌ను అందజేస్తున్న దాత రాజేశ్వర్

మోర్తాడ్, డిసెంబర్ 19: మండలంలోని పాలెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన సుంకం రాజేశ్వర్ ఆయన తల్లిదండ్రులు రాములు ఆండాలమ్మల స్మారకార్థం కంప్యూటర్‌ను మంగళవారం వితరణగా ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనర్సయ్యకు అందజేయగా.. దాతను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్యం, రాములు, విశాల్, శ్యాంచరణ్, సాగరిక, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కుకునూర్ పాఠశాలకు రోటరీ ఆధ్వర్యంలో..

వేల్పూర్, డిసెంబర్ 19 : మండలంలోని కుకునూర్ ప్రభుత్వ పాఠశాలకు ఆర్మూర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రెండు టేబుళ్లు, పది కుర్చీలను వితరణగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పట్వారి గోపి కృష్ణ, తులసి, రాజ్‌కుమార్, చరణ్‌రెడ్డి, దామోదర్, సురేశ్, గట్టడి శ్రీనివాస్, హెచ్ఎం హరిచరణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక

రాంచరణ్

నందిపేట్, డిసెంబర్ 19 : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 20 నుంచి 23 వరకు నిర్వహించనున్న 67వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 ఖోఖో పోటీలకు మండల కేంద్రంలోని శ్రీగీతా కాన్వెంట్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి రాంచరణ్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ గంగాసాగర్, డైరెక్టర్ శోభ, హెచ్ఎం గంగాభూషణ్ తెలిపారు. రాంచరణ్‌ను పాఠశాల బృందం అభినందించింది.

కబ్జాదారుపై కేసు నమోదు

నవీపేట,డిసెంబర్ 19: మండల కేంద్రంలోని బాసర రోడ్డు క్రాసింగ్ ప్రాంతంలో నిజాంసాగర్ డి 50 కాలువకు సంబంధించిన ఇరిగేషన్ స్థలాన్ని కబ్జా చేసిన పోసానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ మంగళవారం తెలిపారు. ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశామని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నవీపేట,డిసెంబర్ 19: గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని శాఖపూర్ ప్రజలు మంగళవారం ఎంపీడీవో ఆఫీసుకు తరలివచ్చారు.ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో రామకృష్ణను నిలదీశారు. స్థానిక ఎస్సై యాదగిరిగౌడ్ అక్కడికి చేరుకొని ఆందోళనను విరమింపజేశారు.

బాల్కొండలో అక్రమ వెంచర్‌పై చర్యలు

బాల్కొండ, డిసెంబర్ 19 : నాన్ లేఅవుట్ వెంచర్‌పై బాల్కొండ గ్రామ పంచాయతీ అధికారులు మంగళవారం చర్యలు చేపట్టారు. కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ..మండల కేంద్రంలోని సర్వే నెం. 1183, 1184, 1185, 1186 స్థలంలో కొందరు నాన్ లేఅవుట్ వెంచర్ చేశారని, ప్లాట్ల హద్దులను తొలగించినట్లు తెలిపారు. ఇందులో ఎవరూ కూడా ప్లాట్ కొనవద్దని సూచించారు.

21న నమూనా తయారీ పోటీలు

నందిపేట్, డిసెంబర్ 19 : ప్రభుత్వ సాంకేతిక కళాశాల శాస్త్ర, సాంకేతిక విభాగం (మెకానికల్ ఇంజనీరింగ్)లోని విద్యార్థులకు జిల్లా స్థాయిలో నమూనా తయారీ పోటీలను (సృజన టెక్ ఫెస్ట్-2023) ఈనెల 21న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ నమూనాను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులను ఈ ప్రదర్శనకు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

బోధన్‌లో కు.ని. శిబిరం

బోధన్, డిసెంబర్ 19: కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సపై పురుషులు అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్యాధికారి అన్నారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో మంగళవారం వాసెక్టమీ శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఏడుగురిగికి శస్త్రచికిత్స చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ వాసెక్టమీ ఆపరేషన్‌తో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. రెండు గంటల అనంతరం తమ పనులు చేసుకోవచ్చని సూచించారు.

గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

రెంజల్, డిసెంబర్ 19: మండలంలోని వీరన్నగుట్ట, వీరన్నగుట్ట తండా గ్రామాల్లో మంగళవారం వికసిత భారత్ సంకల్ప యాత్ర భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 శాఖలకు సంబంధించిన అంశాలపై సంకల్ప యాత్రలో వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు వివరించారు. అర్హులై లబ్ధి పొందని వారు సంబంధిత శాఖ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.